www.prajasakti.com

# ప్రజాశక్తి

గురువారం 29 ఫిబ్రవరి 2024

5



డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ

## 'పాణింగపల్లి'లో రోడ్డు ప్రారంభం

ప్రజాశక్తి-రామచంద్రపురం

కె.గంగవరం మండల ప్రజాపరిషత్ నిధులు రూ.2.50 లక్షల తో పాణింగపల్లిలో నిర్మించిన సిమెంట్ రోడ్డును రాజ్యసభ ఎంపీ పిల్లి సుభాష్ చంద్ర బోస్ బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపిపి పంపన నాగమణి, జెడ్‌పిటిసి సభ్యులు, ఓబుల్నేని వరలక్ష్మి, సర్పంచ్ చీకట్ల సునీత, ఎంపిటిసి సభ్యులు నేతిపూడి మధుబాల వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.




సిమెంట్ రోడ్డు ప్రారంభిస్తున్న ఎంపీ బోస్

# ఎన్నికల నిర్వహణపై శిక్షణ

- జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా

ప్రజాశక్తి -అమలాపురం

జిల్లా లో 2024 సార్వత్రిక ఎన్నికలు సజావుగా నిర్వహించడానికి సిబ్బందికి అవసరమైన శిక్షణ ఇవ్వడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు. బుధవారం ఉదయం అమలాపురం కలెక్టరేట్లోని గోదావరి భవన్లో 2024 లో జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి జిల్లా లో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ను అమలు చేయడం, ఎక్స్పెండిచర్ మానిటరింగ్ లో ముఖ్య పాత్ర పోషించే ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అధ్యక్షతన శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్స్, స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్స్, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ టీమ్స్, వీడియో సర్వైవలెన్స్ టీమ్స్, వీడియో వ్యూయింగ్ టీమ్స్ కి వారు ఎన్నికల నోటిఫికేషన్ అమలులోకి వచ్చిన తర్వాత నిర్వహించవలసిన బాధ్యతల గురించి జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అధ్యక్షతన శిక్షణ ఇచ్చారు . ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా మాట్లాడుతూ ఫ్లయింగ్ స్క్వాడ్ లో ఒక ఎగ్జిక్యూటివ్ మ్యాజిస్ట్రేట్ అధికారాలు కలిగిన ఒక అధికారి తో పాటు పోలీస్ శాఖ నుంచి ఒక పోలీస్ అధికారి, ముగ్గురు పోలీస్ సిబ్బంది , ఒక వీడియో గ్రాఫర్ ఉంటారన్నారు. ఒక నియోజకవర్గంలో ఒక్కో షిఫ్ట్ లో 3 ఫ్లయింగ్ స్క్వాడ్ టీములు పనిచేస్తాయన్నారు. ఈ విధంగా ప్రతిరోజు మూడు షిఫ్టులు పనిచేసేలా తగినంత సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ ఫ్లయింగ్ స్క్వాడ్ టీములు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ సంబంధించిన ఫిర్యాదులు, నగదు, మద్యం వంటివి పంపిణీ చేయడానికి సంబంధించిన పిర్యాదులు, రాజకీయ పార్టీలు, నాయకుల ఎన్నికల ఖర్చు కి సంబంధించిన పిర్యాదులు అందితే ఫిర్యాదు అందిన 30 నిమిషాల్లోపు ఆ ప్రాంతానికి చేరుకోవాలన్నారు. వీడియో గ్రాఫర్ సహాయంతో వీడియో తీసి ఆ ప్రాంతంలో దొరికిన వస్తువులు లేదా నగదు ను సీజ్ చేసి 24 గంటల లోపు సంబంధిత కోర్టుల్లో ప్రవేశపెట్టాలన్నారు.ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన అనంతరం రాజకీయ పార్టీలు నిర్వహించే ర్యాలీలు, బహిరంగ సభ లను వీడియో సర్వైలెన్స్ టీమ్స్ తో వీడియో తీయించి వీడియో వ్యూయింగ్ టీమ్స్ సహాయం తో ఆయా పార్టీలు,వ్యక్తులు చేస్తున్న ఖర్చును అకౌంటింగ్ టీం కి పంపాలన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ శుక్లా, పాల్గొన్న అధికారులు

స్టాటిక్ సర్వైలెన్స్ టీములు ఎన్నికల ఖర్చులు ఎక్కువగా ఉండే అవకాశం ఉన్న గ్రాంతాల వద్ద చెక్పోస్టులను ఉంచి, అక్రమ మద్యం, లంచాల వస్తువులు, పెద్ద మొత్తంలో నగదు, ఆయుధాలు మరియు మందు గుండి సామగ్రి మరియు ఆయా ప్రాంతాల్లోని సంఘవిద్రోహక అంశాల కదలికలపై నిఘా ఉంచుతుందన్నారు. ఈ చెక్పోస్టుల వద్ద తనిఖీ ప్రక్రియ మొత్తం వీడియో లేదా సీసీటీవీ ల ద్వారా రికార్డు చేయబడుతుందని పేర్కొన్నారు. ఎస్ఎస్‌టి లోని మేజిస్ట్రేట్ రోజువారి నివేదికను అదే రోజున జిల్లా ఎన్నికల అధికారికి పంపడం జరుగుతుందన్నారు.స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్ లో ఒక మ్యాజిస్ట్రేట్ అధికారం కలిగిన అధికారితో పాటు ముగ్గురు పోలీసు సిబ్బంది ఒక వీడియో గ్రాఫర్ ఉంటారన్నారు. స్టాటిక్ సర్వైల్స్ టీంలు కూడా ఒక నియోజకవర్గంలో ఒకే సమయంలో మూడు టీములు పనిచేస్తాయన్నారు.

వీడియో సర్వైలెన్స్ టీమ్స్ లో ఒక అధికారితో పాటు ఒక వీడియో గ్రాఫర్ ఉంటారని... వీరు ఫ్లయింగ్ స్క్వాడ్ నేతత్వంలో జిల్లాలో జరిగే రాజకీయ పార్టీలు నాయకుల ర్యాలీలు, బహిరంగ సమావేశాలను వీడియో తీస్తారన్నారు. ఈ వీడియోలను వీడియో వ్యూయింగ్ టీములు పరిశీలించి రాజకీయ పార్టీలు నాయకులు ఆయా ర్యాలీలు సమావేశాలలో చేస్తున్న ఖర్చు ను వారి వద్ద ఉన్న మార్గదర్శకాల ప్రకారం అంచనా వేసి వ్యయ పరిశీలకుని నివేదిక పంపుతారాన్నారు.

మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉన్న సమయంలో ఫ్లయింగ్ స్క్వాడ్లు సీజ్ చేసిన వస్తువులు నగదు మద్యం విలువైన లోహాలు తదితర డేటాను ఎన్నికల యంత్రాంగం డిజిటలైజ్ చేయడానికి ఎలక్షన్ సీజన్ మేనేజ్మెంట్ సిస్టం మొబైల్ యాప్ మరియు వెబ్ అప్లికేషన్ ఉపయోగపడుతుందన్నారు.. సీ విజిల్ మొబైల్ అప్లికేషన్ ద్వారా పౌరులు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ కు సంబంధించి ఫిర్యాదు చేయవచ్చు అన్నారు. లంచం, ఉచిత బహుమతి, మద్యం పంపిణీ, ఎన్నికల సమయంలో అనుమతించబడిన సమయానికి మించి లౌడ్ స్పీకర్లను ప్లే చేయడం వంటి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లంఘనలను నివేదించడానికి సీ విజిల్ పౌరులకు ఉపయోగపడుతుందన్నారు. మొబైల్ యాప్‌ని ఉపయోగించడం ద్వారా పౌరుడు ప్రత్యక్షంగా ఫోటో లేదా వీడియోని తీసి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లంఘించినట్లు సాక్ష్యాధారాలతో పిర్యాదు చేయ వచ్చున్నారు. ప్రతి సివిల్ కేసుపై చర్య తీసు కోబడుతుందని 100 నిమిషాల టైమ్‌లైన్‌లో తీసుకున్న చర్యతో తిరిగి సమాధానం ఇవ్వబడు తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ నుపూర్ అజయ్, జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వర్లు, జిల్లా అడిషనల్ ఎస్‌పి ఖాదర్‌బ్బాషా, అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, జిల్లా అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వైలెన్స్ స్క్వాడ్ సభ్యులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు రైతు భరోసా

- మూడో విడతగా 1,65,656 రైతులకు రూ.33కోట్ల 33 లక్షలు
- జిల్లా జెసి నుపూర్ అజయ్

ప్రజాశక్తి-అమలాపురం

జిల్లాలో వైయస్సార్ రైతు భరోసా మూడో విడత సహాయం ద్వారా 1,65,656 మంది రైతులకు రూ.33 కోట్ల 33 లక్షలు ఆర్థిక సాయం అందిస్తున్నట్లు డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా జాయింట్ కలెక్టర్ నుపూర్ అజయ్ తెలిపారు. బుధవారం సిఎం జగన్ తాడేపల్లి క్యాంప్ కార్యాలయం నుండి మూడవ విడత వైయస్సార్ రైతు భరోసా, సున్న వడ్డీ నిధులు విడుదల సందర్భంగా రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్లు, ప్రజాప్రతినిధులు, రైతులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల ఖాతాలకు నిధులు విడుదల చేశారు. అమలాపురం జిల్లా కలెక్టర్ కార్యాలయపు వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జాయింట్ కలెక్టర్ నుపుర్ అజయ్, శాసనమండలి సభ్యులు కుడుపూడి సూర్యనారాయణ, రైతు నాయకులు బి బాబి, హితకారిణి సమాజం అధ్యక్షురాలు కాశి బాల ముని కుమారి, జిల్లా వక్ఫ్ బోర్డు అధ్యక్షులు ఖాదర్, ఎఎంసి ఛైర్మన్ డోలామణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాజాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ వైయస్సార్ రైతు భరోసా – పిఎం కిసాన్ మొదటి దఫా జూన్ 2023లో 1,61,386 మంది రైతు కుటుంబాలకు రూ.89 కోట్ల 92 లక్షలు అందించడం జరిగింది అన్నారు. అదేవిధంగా 5,505 కౌలు రైతు కుటుంబాలకు రూ.4 కోట్ల 12 లక్షలు, రెండవ దఫాగా నవంబర్ 2023 లో 1,65,382 రైతు కుటుంబాలకు రూ.68 కోట్లు చెల్లించడం జరిగిందన్నారు. అదేవిధంగా వైయస్సార్ సున్నా వడ్డీ పంట రుణాల కింద జిల్లాలో ఇప్పటివరకు 35,707 మంది రైతులకు రూ.5 కోట్ల 37 లక్షలు విడుదల చేయడం జరిగిందని జాయింట్ కలెక్టర్ తెలిపారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఇతర ప్రజాప్రతినిధులు లబ్ధిదారులకు చెక్కును అందజేశారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ జిల్లా అధికారి బోసు బాబు, వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.




రైతులకు చెక్కు అందజేస్తున్న జిల్లా జెసి, అధికారులు, ప్రజాప్రతినిధులు

## సిసి రోడ్లకు శంకుస్థాపన

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

విలసవిల్లి వీవర్స్ కాలనీలో జిజిఎంపి నిధులు రూ.5 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్డుకు, రంగా సెంటర్‌లో రూ.3 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్డుకు సర్పంచ్ సలాది ఊర్మిళాదేవి బుధవారం శంకుస్థాపన చేశారు. గ్రామంలో మిగిలి ఉన్న రోడ్లను కూడా దశలవారీగా నిర్మిస్తామన్నారు. కార్యక్రమంలో వైసిపి గ్రామ కమిటీ అధ్యక్షులు సలాది సతీష్, వైసిపి నేతలు కోలా ఏసు, పుత్సల ఏసు, ముత్యాల వెంకటనారాయణ, నందుల సత్య, గంపల బున్ని తదితరులు పాల్గొన్నారు.



శంకుస్థాపన చేస్తున్న విలసవిల్లి సర్పంచ్ ఊర్మిళాదేవి

## వాలంటీర్‌కు ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-ముమ్మిడివరం

రోడ్డు ప్రమాదంలో గాయపడి కోలుకుంటున్న వాలంటీర్ దొనకొండ శామ్యూల్ కుటుంబానికి వాలంటీర్లు సమకూర్చిన ఆర్థిక సాయం రూ.35వేల నగదు మరియు రూ.3,600 విలువ కలిగిన కిరణా, నిత్యావసరాలను బుధవారం నగర పంచాయతీ ఛైర్మన్ కమిడి ప్రవీణ్ కుమార్ అందజేశారు. ముమ్మిడివరం నగర పంచాయతీల్లో పొలమ్మ చెరువు వార్డు సచివాలయం పరిధిలోని జిఎంసి బాలయోగి కాలనీ వాలంటీర్ గా పని చేస్తున్న శామ్యూల్ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైయ్యాడు. పేద కుటుంబానికి చెందిన శామ్యూల్‌ను ఆదుకునేందుకు పట్టణ వాలంటీర్లు ఆర్థిక సాయంచేసి, నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ వైసిపి అధ్యక్షుడు బొంతు సత్య శ్రీనివాస్ మరియు వాలంటీర్లు పాల్గొన్నారు.



శామ్యూల్‌కు నిత్యావసరాలుఅందజేస్తున్న పట్టణవాలంటీర్లు



ఆర్‌బికెను ప్రారంభిస్తున్న ఎంఎల్‌సి తోట తదితరులు

## 'ఏడిద సీతానగరం' అభివృద్ధే లక్ష్యం

ప్రజాశక్తి-మండపేట

ఏడిద సీతానగరం గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు అన్నారు. బుధవారం సీతానగరం గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను సర్పంచ్ వరద చక్రవర్తి ఆధ్వర్యంలో ఎంపిపి ఉండమట్ల శ్రీనివాస్, వైసిపి రాష్ట్ర నాయకులు దూలం వెంకన్నబాబు, ఎంపిటిసి అడ్డాల శ్రీదేవి రాజు తదితరులతో కలిసి ప్రారంభించారు. రూ.25 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయం మొదటి అంతస్తు, రూ.23.94 లక్షలతో నిర్మించిన ఆర్‌బికె, రూ.5 లక్షలతో నిర్మించిన సిసి రోడ్డు, రూ.4లక్షలతో ఆధునికరించిన హెల్త్ క్లినిక్, రూ.4లక్షలతో నిర్మించిన జగనన్న కాలనీ అప్రోచ్ రోడ్డు, రూ.15.57 లక్షలతో నిర్మించిన ఇరిగేషన్ కల్వర్టు, జల్జీవన్ మిషన్ నిధులు రూ.20 లక్షలతో నిర్మించిన సిసి రోడ్లు, డ్రెయిన్లు, రూ.2కోట్లతో నిర్మించిన గ్రామంలో జమ్మి చెట్టు నుంచి ఏడూ గ్రామ ముఖద్వారం వరకు సిసి రోడ్డు మొత్తంగా రూ.3.56 కోట్లతో చేపట్టిన పనులను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యుడు కురుపూడి భవాని, వైస్ ఎంపిపి పసుమర్తి నాగేశ్వరరావు, ఏడిద సర్పంచ్ బూరిగ ఆశీర్వదం, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా టైలర్స్ దినోత్సవం



మామిడికుదురులో విలియం హో విగ్రహానికి పూలమాలలు వేసున్న సర్పంచ్

**జిల్లా టైలర్ దినోత్సవాన్ని బుధవారం పలుచోట్ల ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కుట్టుమిషన్ పితామహుడు విలియం హో చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.**

ప్రజాశక్తి-యంత్రాంగం

**మామిడికుదురు** కుట్టు మిషన్ సృష్టికర్త డాక్టర్ విలియంహో జయంతిని మామిడికుదురు లో మదర్ థెరిసా ప్రయిమరీ టైలర్స్ కో ఆపరేటివ్ సొసైటి ఆధ్వర్యంలో లో బుధవారం టైలర్స్ డే నిర్వహించారు. సర్పంచ్ గౌస్ మొహిద్దీన్, వాసం సెట్టి శంకర్రావు తదితరులు విలియంహో విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ చేతివృతుల వారి కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విశ్వకర్మ పథకాన్ని ప్రతి టైలర్ సద్వినియోగం చేసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులుఇంటి వెంకట నారాయణ, ఇంటి గణపతి, బొరుసు నాగశ్వరావు, పి సత్యనారాయణ మూర్తి, జి వెంకట్ తదితరు లు పాల్గున్నారు. **ఉప్పలగుప్తం** గొల్లవిల్లిలో కుట్టు మిషన్ పితామహుడు విలియం హో చిత్రపటానికి టైలర్స్ పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు జాళి ,చేనేత కార్మికులకు కల్పిస్తున్న అన్ని సదుపాయాలను ప్రభుత్వం టైలర్స్‌కు అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టైలర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు గొర్రెల గోవిందరాజు, కార్యదర్శి రాయి శివనాగేశ్వరావు, కడలి శ్రీనివాసరావు, గుబ్బల త్రిమూర్తులు, చప్పిడి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. **రామచంద్రపురం** కుట్టు మిషన్ సృష్టికర్త డాక్టర్ విలియం హో జయంతిని ద్రాక్షారామంలో ప్రపంచ టైలర్స్ డే గా బుధవారం జరుపుకున్నారు. భీమేశ్వర టైలర్స్ యూనియన్ ఆధ్వర్యంలో అధ్యక్షులు పిల్లి శ్రీనువాస్ ఉపాధ్యక్షులు పిల్లి వాసు, ట్రెజరీ ఏడుకొండలు, కేసనకుర్తి వెంకటేశ్వరావులు టైలర్స్ డే దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు రైల్వే బోర్డు పెయ్యిల రాంబాబు పాల్గొని విలియం హో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేతి వతుల వారికి దర్జీల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విశ్వకర్మ పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలనిఅన్నార. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు యస్ నబి, వీరబద్ధ రావు, కోసన కామేశ్వరావు, తదితరు పాల్గొన్నారు.



గొల్లవిల్లిలో విలియం హో చిత్రపటం వద్ద టైలర్స్ నివాళి

## బిఐఎస్ ప్రమాణాలపై వర్క్‌షాప్

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

సర్పంచులకు, పంచాయతీ కార్యదర్శులకు బిఐఎస్ ప్రమాణాలపై ఈ నెల 27 నుంచి మార్చి 1 వరకు శానిటేషన్ వర్క్ షాప్ నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర సర్పంచుల సమైక్య కార్యవర్గ సభ్యురాలు పెనుమాల సునీత ఏడుకొండలు పేర్కొన్నారు. బుధవారం సామర్లకోటలో మంగళవారం నుంచి జరుగుతున్న శానిటేషన్ వర్క్ షాపులో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ పంచాయతీ అభివృద్ధి పనులకు కొనుగోలు చేసే వస్తువులు బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బిఐఎస్) కు లోబడి ఉండాలని ఆ సంస్థ జాయింట్ డైరెక్టర్ రాకేష్ తెలిపారన్నారు. నాణ్యతను గుర్తించడం అది లేకపోతే తీసుకోవలసిన న్యాయపరమైన చర్యలపై వివరించారన్నారు. బిఐఎస్ గుర్తు లేని వాటిని కొనుగోలు చేయడం నేరమని అన్నారు. ఐదు రోజుల పాటు నిర్వహించే ఈ శిక్షణకు రాష్ట్రంలోని సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఆమెతో పాటు ఎ.వేమవరప్పాడు సర్పంచ్ పందిరి విజయ శ్రీనివాసరావు పాల్గొన్నారు.



శిక్షణలో పాల్గొన్న సర్పంచ్ సునీత

## కళ్యాణ మండపానికి భూమి పూజ

ప్రజాశక్తి -రామచంద్రపురం

పట్టణంలోని కొత్తూరు రోడ్డులో ఎంపీ నిధులతో నిర్మించే శెట్టిబలిజ కళ్యాణ మండపానికి వైసిపి ఇన్చార్జి పిల్లి సూర్యప్రకాష్ బుధవారం భూమి పూజ చేశారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ హాజరయ్యారు. కార్యక్రమంలో రామచంద్రపురం పట్టణ ఛైర్పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, వైస్ చైర్ పర్సన్ లు చింతపల్లినాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శనలు



రామచంద్రపురంలో మోడరన్ హైస్కూల్లో జరిగిన సైన్స్ డేలో పాల్గొన్న జివి.రావు, విద్యార్థులు

**ప్రఖ్యాత భారతీయ శాస్త్రవేత్త సర్ సివి రామన్ "రామన్ ఎఫెక్ట్" కనుగొన్న సందర్భాన్ని పురస్కరించుకుని ఫిబ్రవరి 28న నిర్వహించే జాతీయ సైన్స్ దినోత్సవాన్ని బుధవారం జిల్లాలోని పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రూపొందించిన సైన్స్ ప్రాజెక్టులు అందరినీ ఆకట్టుకున్నాయి.**

ప్రజాశక్తి-యంత్రాంగం

**మండపేట** స్థానిక ఆలమూరు రోడ్డులోని శారదా స్కూల్ ఆఫ్ నర్సింగ్ కళాశాల్లో సైన్స్ డే నిర్వహించారు. జిఎన్ఎమ్ విద్యార్థులు ఆడిబుల్ ఎవి ఎయిడ్స్, విజిబుల్ ఎవి ఎయిడ్స్, మానవ శరీర అవయవాలు, మానవ శరీర వ్యవస్థలు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ మోడల్ తదితర సైన్స్ ప్రాజెక్టులను ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. కళాశాల కరస్పాండెంట్ కోనే వీర్రాజు మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ దక్పథాన్ని పెంపొందించుకోవాలన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు నందికా దుర్గా భవాని, కారు మౌనిక శ్రీ తదితరులు పాల్గొన్నారు. **రామచంద్రపురం** పట్టణంలోని మోడరన్ హైస్కూల్లో జరిగిన కార్యక్రమంలో ప్రముఖ సైన్స్ ఉపాధ్యాయులు పి.వసంత కుమార్ జాతీయ సైన్స్ దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. విద్యాసంస్థల అధినేత లయన్ జివి.రావు మాట్లాడుతూ సివి.రామన్ చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామన్న ఎఫెక్ట్ విశదీకరించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు. **కొత్తపేట** మండల పరిధిలోని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల్లో సైన్స్‌డేను ఘనంగానిర్వహించారు. ఈ విద్యార్థులు వివిధ అంశాలపై సైన్స్ ప్రాజెక్టులు రూపొందించారు. ఆయా కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



మండపేట శారదా నర్సింగ్ కళాశాల్లో సైన్స్ డేలో పాల్గొన్న విద్యార్థులు, కరస్పాండెంట్ వీర్రాజు

## కార్టూ'నిజం'



# ఘనంగా జెవివి ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి-అమలాపురం

జెవివి 37 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ సైన్స్ డే రోజున అమలాపురం యుటిఎఫ్ హోమ్ వద్ద బుధవారం జెవివి జెండాను జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఇ.ఆర్.సుబ్రహ్మణ్యం ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ, జేవీవీ ఎన్నో ఉన్నత లక్ష్యాలతో సామాన్య జనం లో కూడా శాస్త్రీయ దక్పథం పెంపొందించాలని, మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా ప్రజలను జాగతులను చేసే సైన్స్ ప్రచారాన్ని చేస్తోందన్నారు. కార్యక్రమంలో సైన్స్ ప్లకా ర్డులు ప్రదర్శించారు. ప్రజా సైన్స్ ఉద్యమం వర్ధిల్లాలి, జెవివి వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. ఈ లక్ష్యాలకు జెవివి కార్యకర్తలంతా పునరంకితం కావాల న్నారు. జిల్లా ట్రెజరర్ త్రినాథ్, సీనియర్ నాయకులు డి.శ్రీరామమూర్తి, బిఎన్.వెంకటేశ్వరరావు, డి.నాగేం ద్రరాజు, వి.అర్జునరావు తదితరులు పాల్గొన్నారు.

### శాస్త్రీయ భావజాలంతో ఆలోచించాలి

**ముమ్మిడివరం** యువత శాస్త్రీయ భావజాలంతో ఆలోచించినప్పుడు సమాజం అభివృద్ధి సాధిస్తుందని మాజీ యుటిఎఫ్ నాయకుడు రెడ్డి వీరా స్వామి పేర్కొన్నారు. ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని స్థానిక సిపిఎం కార్యాలయం వద్ద జన విజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షుడు జనిపల్లి సత్యనారాయణ ఆధ్వర్యం లో బుధవారం సైన్స్ డే మరియు జన విజ్ఞాన వేదిక ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా జన విజ్ఞాన వేదిక పతాకాన్ని రెడ్డి వీరాస్వామి ఎగురవేశారు. ఈ సందర్భంగా జిల్లా రిసోర్స్ పర్సన్ రామ్ ప్రసాద్ మాట్లాడుతూ మానవ జీవితానికి సైన్స్ కు ఉన్న విడదీ యరాని సంబంధాన్ని వివరించారు. అలాగే జెవివి ఉపాధ్యక్షుడు సత్యనారాయణ మాట్లాడుతూ మూఢ నమ్మకాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మానవ మనుగడకు సైన్స్ ఎంతో దోహదం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కోలా వెంకటేశ్వర రావు, సుబ్రమణ్యం, ఆర్‌బివి.రమణ, బీర కృష్ణమూర్తి, శిలారపు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.




అమలాపురం యుటిఎఫ్ హోమ్ వద్ద జెవివి నాయకుల ప్లకార్డులు ప్రదర్శిస్తున్న



ముమ్మిడివరంలో జెవివి పతాక ఆవిష్కరణ

# కాలుష్యంతో ప్రజలకు తప్పని అవస్థ

ప్రజాశక్తి-మండపేట

పట్టణ పరిధిలోని రైస్ మిల్లులు, పలు పరిశ్రమల నుంచి వెలువడే కాలుష్యంతో పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పలువురు కౌన్సిలర్లు ధ్వజమెత్తారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిల్ సాధారణ సమావేశం మున్సిపల్ చైర్పర్సన్ పతివాడ నూక దుర్గారాణి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా అజెండాలో పొందుపరిచిన ఆశీల పాటకు సంబంధించిన అంశం కౌన్సిల్ దృష్టికి వచ్చినపుడు కౌన్సిలర్ చుండ్రు సుబ్బారావు చౌదరి, కో ఆప్షన్ సభ్యులు రెడ్డి రాజబాబు, పిల్లి శ్రీనివాసులు మాట్లాడుతూ వేలం జరిగిన అనంతరం పాటదారులు ఇష్టం వచ్చినట్లు చిన్న వీధి వ్యాపారుల వద్ద ఇష్టారాజ్యంగా వసూలు చేస్తున్నారని అన్నారు. గత సంవత్సరం నుండి ఇలా జరుగుతోందని గెజిట్ ప్రకారం వసూలు చేసేవిధంగా బోర్డులు పెట్టాలన్నారు. 2005 సంవత్సరం నుంచి పట్టణంలో కాలుష్యం సమస్య వుందని గత పాలకవర్గం సమావేశాలలో ఇదే విషయంపై ప్రశ్నించామని అప్పుడు రైస్ మిల్లర్లతో సమావేశం ఏర్పాటు జరిగిందని సమస్య పరిష్కారానికి మిల్లర్లు ముందుకు వచ్చారని అనంతర చర్యలు చేపట్టకపోవడంతో సమస్య కాలగర్భంలో కలిసిపోయిందన్నారు. అధికారులు సమస్య పరిష్కరించడలేదన్నారు. మార్కెట్, వివిధ వస్తువుల కొనుగోలుకు వచ్చే ప్రజల సౌకర్యార్థం కలువపువ్వు సెంటర్ లో టాయిలెట్స్ సౌకర్యం కల్పించాలని కోరారు. అనంతరం కమిషనర్ రాము మాట్లాడుతూ తరువాత సమావేశానికి పొల్యూషన్ అధికారులు వచ్చేవిధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.


మండపేట కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతున్న కో ఆప్షన్ సభ్యులు రాజబాబు, (ఇన్సెట్)లో మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి

## బెల్లపు ఊట ధ్వంసం

ప్రజాశక్తి-చాగల్లు

చాగల్లు మండలం కలవలపల్లి గ్రామ శివారులో పోలీసులు మంగళవారం సాయంత్రం దాడి చేసి 100 లీటర్ల నాటు సారా, సారా తయారీకి ఉపయోగించే ఒక గ్యాస్ స్టవ్‌ను ఒక సిలిండర్‌ను స్వాధీన పరుచుకున్నారు.. ఆ ప్రదేశంలో దొరికిన బెల్లపు ఊటను ధ్వంసం చేశారు.

## అంగన్‌వాడీల సేవలు మరువలేనివి

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం రూరల్

ధవళేశ్వరం జక్కంపూడి సీతారత్నం మెమోరియల్ హాల్లో బుధవారం నిర్వహించిన అంగన్‌వాడీ ఆశా వర్కర్ల ఆత్మీయ సమావేశంలో మంత్రి వేణుగోపాలకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వేణు మాట్లాడుతూ పిల్లలు దేవునితో సమానమని బాల్య దశలో ఉన్న అటువంటి పిల్లలను సాకి వారు మంచి పౌరులుగా, ఆరోగ్య పరంగా ఎదుగుదలకు తోడ్పడే పౌష్టికాహారం అందించడంతో పాటు ఆటపాటలను నేర్పించి వారికి మార్గదర్శకులుగా ఉన్న మీ సేవలు వెలకట్టలేనివన్నారు. ఒకరిద్దరు పిల్లలను పెంచడంలో నానా అవస్థలు పడే ప్రస్తుత రోజుల్లో బాల్య దశలో ఉన్న అనేక మంది పిల్లలను సంరక్షించి, వారికీ సేవలు అందించడం హర్షించదగ్గ విషయం అన్నారు. పేదరికంలో పుట్టిన బిడ్డ కూలిగానే జీవించాలనే విధానానికి స్వస్తి పలికి వారు ఉన్నత చదువులను అభ్యసించే దిశగా సిఎం జగన్మోహన్ రెడ్డి విద్యాభివృద్ధికి అత్యంత ప్రోత్సాహన్ని అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నక్కా రాజబాబు, దంతంశెట్టి చిన్న వీరభద్రయ్య, పెయ్యల రాజేష్, తలారి వరప్రసాద్ పాల్గొన్నారు.

## ఘనంగా విగ్రహ ప్రతిష్ట

ప్రజాశక్తి-కొత్తపేట

కొత్తపేట మండలం వాడపాలెం గ్రామం మారెమ్మమాణ్యంలో నూతనంగా నిర్మించిన లక్ష్మీగణపతి స్వామి వారి విగ్రహ ప్రతిష్ట బుధవారం ఘనంగా జరిగింది. కార్యక్రమంలో కొత్తపేట నియోజకవర్గ టిడిపి, జనసేన పార్టీల ఉమ్మడి ఎంఎల్ఎ అభ్యర్థి బండారు సత్యానందరావు, వాడపాలెం గ్రామ టిడిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల దీక్ష

ప్రజాశక్తి-కొవ్వూరు రూరల్

నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పథకాలు అమలు చేయాలని నియోజకవర్గస్థాయి నిరాహార దీక్షలు బుధవారం కొవ్వూరు బస్టాండ్ వద్ద సంఘ కార్యాలయం వద్ద భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో చేపట్టారు ఈ సందర్భంగా జరిగిన సభకు సంఘం జిల్లా అధ్యక్షుడు వల్లేపల్లి నరసింహమూర్తి అధ్యక్షత వహించారు. నిర్మాణ కార్మికుల దీక్షలకు టిడదిపి నాయకులు జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, కంఠమణి రామకృష్ణ, మాజీ మున్సిపల్ చైర్మన్ సూరపనేని రామ్మోహన్ రావు మద్దతు తెలిపారు. వారు మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వంలో ప్రజలందరికీ సంక్షేమ పథకాలను చంద్రన్న బీమా ద్వారా అందించమని చెప్పారు. శిబిరంలో వైసిపి నాయకులు పరిమి హరిచరణ్, జనసేన కొవ్వూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి టివి.రామారావు, ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్ యార్లగడ్డ శ్రీనివాసరావు, యాళ్ల వరప్రసాద్, ఎం.రఘురామ్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుందరబాబు మాట్లాడారు. దీక్షలో మైగాపుల నాగేశ్వరరావు, వల్లేపల్లి నరసింహమూర్తి, మద్దుకూరి దొరయ్య, జొన్నల రాంబాబు, కృష్ణ, వీరా త్రిమూర్తులు, మారెళ్ల కనుక శ్రీను, మసకపల్లి శ్రీను, కె.సతీష్, మాధవరపు శ్రీనివాస్, పోతురాజు దీక్షలో కూర్చున్నారు.

## జాబ్ మేళా యువతకు వరం కావాలి

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

రాజమండ్రి జాబ్ మేళా అనగానే నిరుద్యోగులకు వరం కావాలే కానీ, వారి ఆశలపై నీళ్ల చల్లేలా ఉండకూడదనిఎంపీ, వైసిపి సిటీ కో ఆర్డినేటర్ మార్గాని భరత్ రామ్ అన్నారు.

బుధవారం నగరంలోని విఎల్.పురం, మార్గాని ఎస్టేట్స్‌లో సుమారు నాలుగెకరాల విస్తీర్ణంలో నిర్వహించిన 'మెగా జాబ్ మేళా'ను ఎంపీ భరత్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రారంభోత్సవ సభలో ఆయన ప్రసంగించారు. జాబ్ మేళా ఒక ప్రహసనంగా కాక, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేదిగా, వారి జీవితానికి ఒక భరోసా కల్పించేదిగా ఉండాలన్నారు. జాబ్ మేళా నిర్వహించడం.. అభ్యర్థులను ఎంపిక చేసుకుని వారి పెర్ఫార్మెన్స్ బాగుండలేదనే అసంతృప్తితో ఒకటీ రెండు నెలలకే తొలగించడం చాలా బాధాకరం అన్నారు. ఎంపిక చేసుకునే ముందే అభ్యర్థులకు కంపెనీ నిబంధనలు తెలియజేయడంతో పాటు, వారికి లాకింగ్ పీరియడ్ ఆరు నెలలు ఉండాలని సూచించారు. తగు శిక్షణ ఇచ్చి, ఉద్యోగ భద్రత కల్పిస్తే..జాబ్ మేళా నిర్వహణకు ఒక సార్థకత ఏర్పడుతుందని ఎంపీ భరత్ అభిప్రాయపడ్డారు. ఈ జాబ్ మేళాకు ఒక్క తూర్పు గోదావరి జిల్లా నుంచే కాకుండా కాకినాడ, కోనసీమ, ఏలూరు తదితర జిల్లాల నుంచి విశేష సంఖ్యలో నిరుద్యోగ యువతీ యువకులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రుడా ఛైర్మన్ రౌతు సూర్యప్రకాశరావు, వైసిపి లోక్‌సభ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్, డిఆర్‌డిఎ పీడీ ఎన్వీవీఎస్ మూర్తి, ఎంప్లాయ్మెంట్ ఆఫీసర్ కె.హరిశ్చంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.


పట్టణ శివారులో ఆక్రమణలకు గురైన శ్మశాన వాటిక

## ఆక్రమణకు గురైన శ్మశాన వాటిన

ప్రజాశక్తి-రామచంద్రపురం

రామచంద్రపురం పట్టణములో లారీ యూనియన్ ఆఫీసు పక్కన ఉన్న హిందూ శ్మశాన వాటిక ఆక్రమణలకు గురైంది. దీనిపై వివి.రామరాజు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేయనున్నామని తెలిపారు. పట్టణ ప్రజలందరూ ఏకమై ఈ శ్మశాన వాటికను కాపాడు కావాలని, లేకుంటే భవిష్యత్తులో శ్మశాన వాటికి కూడా ఉండదని పలువురు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఆక్రమణదారులు చెర నుంచి శ్మశానాన్ని స్వాధీనంచేసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# ఎంఎల్ఎ చిర్లకు కృతజ్ఞతలు

### బాలుని చికిత్సకు సిఎం సహాయ నిధి నుంచి సాయానికి ఎంఎల్ఎ చొరవ

ప్రజాశక్తి-ఆలమూరు

బాలుని చికిత్సకు సిఎం సహాయ నిధి నుంచి సాయం అందేలా ప్రభుత్వ విప్, కొత్తపేట ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి చొరవ తీసుకున్నారు. ఈ సందర్భంగా బాలుని తల్లిదండ్రులు ఎంఎల్ఎకు బుధవారం కృతజ్ఞతలు తెలిపారు. వివరాలు ఇవి.. మండలంలోని సూర్యారావుపేటలో పేద కుటుంబానికి చెందిన టేకుమూడి శ్రీనివాసు, మహాలక్ష్మి దంపతుల కుమారుడు టేకుమూడి సాయి తేజ లివర్ కు సంబంధించిన వ్యాధితో బాధపడుతున్నాడు. ఈ విషయాన్ని స్థానిక సర్పంచ్ చింతపల్లి వెంకటలక్ష్మి నాగేశ్వరరావు దంపతులు, ఆ గ్రామ నాయకులు కలిసి ఎంఎల్ఎ జగ్గిరెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. వైద్య పరీక్షల నిమిత్తం రూ.20వేలు ఆయన సొంత నిధులు ఇచ్చారు. దీంతో డాక్టర్లు పరీక్షలు నిర్వహించి లివర్ మార్పిడి చేయాలన్నారు. దీనికి రూ. 19.50 లక్షలు ఖర్చు అవుతుందనివైద్యులు వెల్లడించారు. దీంతో ఎంఎల్ఎ జగ్గిరెడ్డి చొరవ తీసుకుని సిఎం సహాయ నిధి నుంచి చికిత్సకు అవసరమైన మొత్తం సొమ్మును మంజూరు చేయించారు. హైదరాబాద్ గ్లోబల్ హాస్పిటల్ నందు చికిత్స పొందిన బాలుడు సంపూర్ణ ఆరోగ్యంతో బుధవారం ఇంటికి చేరుకున్నాడు.


సాయితేజతో తల్లిదండ్రులు

# కోటి రాజుకు ఘన నివాళి

ప్రజాశక్తి-రామచంద్రపురం

రాష్ట్రంలో సంచలనం సృష్టించిన వెంకటాయపాలెం శిరోముండనం కేసులో ప్రధాన సాక్షి కోటి రాజుకు దళిత ఐక్య వేదిక ఘన నివాళి అర్పించారు. దళిత, బహుజన, ప్రజా సంఘాలు తదితరుల ఆధ్వర్యంలో ప్రధాన బాధితుడు కోటి చిన్న రాజు అన్నయ్య అయిన కోటి రాజు అనారోగ్యం కారణంగా ఈ నెల20న మరణించాడు.బుధవారం సంతాప సభ నిర్వహించారు. ముందుగా కోటి రాజు చిత్ర పటానికి ప్రజా సంఘాలు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సభకు శిరోముండనం దళిత ఐక్య పోరాట వేదిక కన్వనర్ వెంట పల్లి భీమశంకర్ అధ్యక్షత వహించారు. సభకు ముఖ్య వక్తలుగా హాజరు అయిన రిపబ్లికన్ పార్టీ ఆఫ్ఇండియానాయకులు అయితాబత్తుల రామేశ్వర రావు, శిరోముండనం కో కన్వీనర్ చీకట్ల వెంకటేశ్వరరావు, ఎస్‌సి, ఎస్‌టి ఫెడరేషన్ కాకినాడ నాయకులు తుమ్మలనూక రాజు, సిఐటియు నాయకులు ఎస్.బలరాం, సీనియర్ న్యాయవాది నీలం మధుసూదన్ రావు, శిరోముండనం దళిత పోరాట వేదిక నాయకులు రేవు నాగేశ్వర రావు, అంబటి కృష్ణ మాట్లాడుతూ వెంకటాయపాలెం శిరోముండనం కేసులో ప్రధాన సాక్షి కోటి రాజును శిరోముండనం కేసులో నిందితులు ఎన్ని ఇబ్బందులు పెట్టిన నిజాయితీగా నిందితులకు శిక్ష పడాలని తన తుది శ్వాస వరకు అతను పోరాడాడని వారు అన్నారు. ఇప్పటికైనా కోర్టులు, ప్రభుత్వాలు జోక్యం చేసుకొని శిరోముండనం బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కోటి రాజు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమం లో మాల మహానాడు నాయకులు సిద్ధాంతుల కొండబాబు, పిడిఎస్‌యు నాయకులు బి.సిద్ధూ, బిఎస్‌పి నాయకులు మాత సుబ్రహ్మణ్యం, శిరోముండనం దళిత ఐక్య వేదిక నాయకులు వెంటపల్లి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఆర్‌పిఐ నాయకులు రామేశ్వర రావు

# పది పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించాలి

### ఆర్‌జెడి నాగమణి

ప్రజాశకి-ముమ్మిడివరం

మార్చి 18వ తేదీ నుంచి నిర్వహించబోయే పదో తరగతి పబ్లిక్ పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించాలని పాఠశాల విద్యాశాఖ ఆర్జెడి జి నాగమణి సూచించారు ముమ్మిడివరం ఎయిమ్స్ కళాశాల సమావేశంలో బుధవారం 10వ తరగతి పరీక్షల సిఎస్, డిఒల సమావేశం నిర్వహించారు. డిఇఒ ఎం. కమల్ కుమారి అధ్యక్షులు జరిగిన సమావేశంలో ఆర్‌జెడి నాగమణి మాట్లాడుతూ ప్రతి పరీక్షను సక్రమంగా సమర్థవంతంగా నిర్వహించాల్సిన బాధ్యత సిఎస్, డిఒలపై ఉందన్నారు. పరీక్షల నిర్వహణలో భాగంగా విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు ముఖ్యంగా మౌలిక వసతులైన ఫర్నీచర్, తాగునీరు టాయిలెట్స్ వంటి సౌకర్యాలను విద్యార్థులకు కల్పించాలన్నారు ఈ విద్యార్థి పరీక్షల రాసే సమయంలో ఎటువంటి అసౌకర్యానికి గురికావడానికి వీలు లేదన్నారు సంబంధిత పరీక్షా కేంద్రాల సిఎస్, డిఒలు ముందుగానే పరీక్ష కేంద్రాలకు వెళ్లి పరీక్షా కేంద్రాల్లో ఉన్న వసతులను సరిచూసుకోవాలన్నారు జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.కమల కుమారి మాట్లాడుతూ జిల్లాలో 112 పరీక్ష కేంద్రాల్లో 20,118 మంది పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. సమావేశంలో సీనియర్ ఎంఇఒ బొజ్జా రమణశ్రీ, సీనియర్ హెచ్ఎం బికామేశ్వరరావు లు పరీక్షలను సున్నితంగా నిర్వహించేందుకు అవసరమైన సూచనలు, సలహాలు అందజేశారు. సమావేశంలో రామచంద్రపురం డివైఇఒ శ్రీపాద నరసింహ ఫణి, ప్రభుత్వ పరీక్షలు విభాగం అసిస్టెంట్ కమిషనర్ నక్క సురేష్, డిసిఎబి సెక్రెటరీ బి.హనుమంతరావు, సెక్టోరల్ అధికారులు డి.రమేష్ బాబు, బివివి.సుబ్రహ్మణ్యం, పి. రాంబాబు, డాక్టర్ ఎంఎకె.భీమారావు తదితరులు పాల్గొన్నారు.


సమావేశానికి హాజరైన అధికారులు

## గూడెం సభకు తరలిన టిడిపి, జనసేన నాయకులు

ప్రజాశక్తి-మండపేట

చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌ల ఆధ్వర్యంలో తాడేపల్లిగూడెం లో నిర్వహించిన జెండా బహిరంగ సభకు టిడిపి కార్యకర్తలు తరలివెళ్లారు. స్థానిక ఆలమూరు రోడ్డులో ఎంఎల్ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు పార్టీ జెండాను ఊపి యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ నియంతత్వ ప్రభుత్వం పై పోరాటం చేయాలని పిలుపునిస్తూ "జెండా" పేరుతో తాడేపల్లిగూడెంలో టిడిపి జనసేన తొలి ఉమ్మడి భారీ బహిరంగ సభకు మండపేట నుండి భారీగా తరలి వెళ్లారన్నారు. వైకాపా ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు పెట్టినా సభ విజయాన్ని అడ్డుకోలేరన్నారు. అతికొద్ది రోజుల్లోనే వైసిపి ప్రభుత్వానికి తగిన గుణపాఠం ప్రజలు చెబుతారన్నారు.


జెండా ఊపి యాత్రను ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ వేగుళ్ల

## నేడు నిర్మలాశ్రమం 60వ వార్షికోత్సవం

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండలంలోని కోరంగి పంచాయతీ బొడ్డు చిన్నవెంకటయ్యపాలెం గ్రామంలో శ్రీధర నిర్మలాశ్రమం 60వ వార్షికోత్సవం గురువారం జరుగుతుందని ఆశ్రమ అధ్యక్ష, కార్యదర్శులు కొపనాతి బాలకృష్ణ, వెంకటేశ్వర్లు తెలిపారు.

ఈ మేరకు బుధవారం వారు మీడియాతో మాట్లాడుతూ పలు రాష్ట్రాల నుంచి ఆశ్రమానికి సంబంధించిన శిష్యులు రానున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా గురువులకు సత్కారం, పేదలకు అన్నదానం కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. 29న విషయ నిర్ణయ సభ, మార్చి 1వ వేదాంత వైజ్ఞానిక మహాసభ జరుగుతుందని తెలిపారు. ప్రతిరోజు ఉదయం నాలుగు గంటలకు మేలుకొలుపు, ప్రభాత సేవ, గురు గీత పారాయణం ఉంటాయని చెప్పారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ బర్రె లక్ష్మీనరసింహరాజు, తదితరులు పాల్గొన్నారు.

## మహా గర్జన పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-నిడదవోలు

మార్చ్ 3న విశాఖలో జరిగే కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల మహా గర్జన పోస్టర్‌ను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడారు. కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. కనీస వేతనాలు చెల్లించకుండా లక్షలాది మంది కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను ప్రభుత్వం మోసం చేసిందన్నారు. రాబోయే ఎన్నికల్లో రాజకీయ పార్టీలు అన్ని కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల రెగ్యులర్, సమాన పనికి సమాన వేతనం, కనీస వేతనం రూ.26 వేలపై నిర్దిష్టమైన హామీని పొందుపరచాలన్నారు.

## ఓటు హక్కు వినియోగంపై అవగాహన

ప్రజాశక్తి - కోటనందూరు

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఇవిఎంల ద్వారా తమ ఓటు హక్కు వినియోగించుకునే విధానంపై అవగాహన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సదస్సులో కమిషనర్ వెంకటరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఓటు హక్కు లేని వారు నమోదు చేయించుకోవాలని సూచించారు. అనంతరం మెప్మా ప్రతినిధులు ఇవిఎంల ద్వారా ఓటు వినయోగించుకోవడంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రంగోలీ పోటీలు, అవగాహన ర్యాలీ నిర్వహించారు.

## రైల్వే ట్రాక్ మరమ్మతు పనులు వేగవంతం

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట రైల్వే ఉత్తర క్యాబిన్ వద్ద నుంచి రైల్వే ట్రాక్ మరమ్మతు పనులు జోరుగా జరుగు తున్నాయి. ఈ కారణంగా రైల్వే గేట్ బుధవారం మూత పడింది. రైల్వే అధికారులు ముందిగానే ప్రకటించిన రీతిగా ట్రాక్ మరమ్మతు పనులను ఉదయం ప్రారం భించారు.

దానితో ప్రయాణి కులకు ఇబ్బందులు తప్పడం లేదు. ట్రాక్ వద్ద సుమారు ఐదులైన్ల వద్ద ఉన్న బల్లాస్ట్, రైలు పట్టాలు మార్పిడి పనులు వేగవం తంగా జరుగుతున్నాయి. మార్చి 6వ తేదీ సాయం త్రం వరకూ ట్రాక్ మరమ్మతు పనులు కొనసాగ నున్నట్లు అధికారులు చెప్పారు. గేటు మీదుగా వెళ్లే వాహనాలను రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి మీదుగా మళ్లించారు. అయితే ప్రధానంగా వాహనాల మాటేలా ఉన్నా రైతులు, పశువులకు రైలు గేటు మీదుగానే రాకపోకలు అలవాటు కావడంతో ఆమేరకు వారికి ఇబ్బందులు తప్పడం లేదు.

## కొనసాగిన శానిటేషన్ కార్మికుల ఆందోళన

ప్రజాశక్తి - కాకినాడ

జిజిహెచ్ శానిటేషన్ కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని చేస్తున్న పోరాటం 26వ రోజు కొనసాగింది. ఈ పోరాట సందర్భంగా జిజిహెచ్ తల్లి పిల్ల బొమ్మ వద్ద ధర్నా చేసి అనం తరం హాస్పటల్ ఆవరణలో ర్యాలీ నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి జిల్లా సిఐటియు కోశాధికారి మలక వెంకటరమణ పాల్గొని మాట్లాడారు. శానిటేషన్ కార్మికుల సమస్యపై 26 రోజుల నుంచి ఆందోళన చేస్తున్న పరిష్కారం దిశగా కాంట్రాక్టర్ దృష్టి సారించడం లేదన్నారు. గురువారం నుంచి పోరా టం మరింత ఉధృతం చేయడానికి కార్మికుల సిద్ధప డుతున్నారన్నారు. బుధవారం సంఘ నాయ కులతో కాంట్రాక్టర్ చర్చలు జరిపారని, అయితే కార్మికులకు ఆమోదయోగ్యం కాకపోవడంతో తమ ఆందోళనను కొనసాగిస్తున్నట్లు చెప్పారు. కూడా కాంట్రాక్టర్ కార్మిక నాయకులతో చర్చలు చేసినా కార్మికుల అంగీకరించే విధంగా చర్చలు లేవని అందుచేత పోరాటాన్ని కొనసాగిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్.విజయ్ కుమార్, శేషు, రమేష్, వాసు, రవి, శ్రీకాంత్, లక్ష్మీ ప్రియ, కుమారి, పుష్ప, చంద్రకళ పాల్గొన్నారు.

# పోలియో చుక్కల పంపిణీకి సర్వం సిద్ధం

ప్రజాశక్తి - కాకినాడ

పోలియో రహిత సమాజం నిర్మించేందుకు మార్చి 3న 0-5సంవత్సరాల వయసు పిల్లలకు పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి, బాలల ఆరోగ్య పరిరక్షణ అధికారి డాక్టర్ కె.రత్నకుమార్ పిలుపునిచ్చారు.

జిల్లాలో పల్స్ పోలియో నిర్వహణకు సంబంధించిన వివరాలను బుధవారం ఆయన మీడియాకు వెల్లడించారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాకు 6.12 లక్షల డోసులు పల్స్‌పోలియో వాక్సిన్లు సిద్ధం చేశామన్నారు. ఇందులో తూర్పుగోదావరి జిల్లాకు-1,34,574, కాకినాడ జిల్లాకు 2,43,120, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాకు 1,86,660, అల్లూరి సీతారామరాజు జిల్లాలో 54,646, కేంద్ర పాలిత ప్రాంతం యానాం-సుమారు 5వేల వ్యాక్సిన్లు పంపిణీకి ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. కాకినాడ జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో 1,30,144మంది, పట్టణ ప్రాంతాల్లో 64,188 మంది మొత్తం 1,94,332మంది 0-5సంవత్సరాల వయసు గల చిన్నారులు ఉన్నట్లు గుర్తించామన్నారు. అలాగే పల్స్ పోలియో కేంద్రానికి రాలేని చిన్నారులు 17,765 మంది ఉన్నారని తమ సిబ్బంది వారి వద్దకే వెళ్ళి పోలియో చుక్కలు అందిస్తారని తెలిపారు. కాకినాడ జిల్లా వ్యాప్తంగా 1374 పోలియో కేంద్రాలు, 48 మొబైల్ టీములు ఏర్పాటు చేశామని అన్నారు.1976 మంది అంగన్‌వాడీ కార్యకర్తలు, 1442 మంది ఆశా కార్యకర్తల సేవలు వినియోగించుకుంటామని తెలిపారు. మార్చి 3వ తేదీ ఆదివారం పోలియో కేంద్రాలతోపాటు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, ప్రయాణ సమయంలో ఉన్న చిన్నారులకు పోలియో చుక్కలు వేసేందుకు తగిన ఏర్పాట్లు చేశామని అన్నారు. అలాగే ఇంకా మిగిలిపోయిన చిన్నారులకు 4, 5 తేదీల్లో పోలియో చుక్కలు వేస్తామన్నారు. 2011 నుంచి ఇప్పటి వరకు ఒక్క పోలియో కేసు కూడా జిల్లాలో నమోదు కాలేదన్నారు. పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం చేసేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు.

## మార్చి 1న చలో కలెక్టరేట్‌కు పిలుపు

ప్రజాశక్తి - పెద్దాపురం

భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం మార్చి 1న నిర్వహిస్తున్న చలో కలెక్టరేట్‌ను జయప్రదం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గడిగట్ల సత్తిబాబు పిలుపునిచ్చారు. మండలంలోని పెద్దాపురం, దివిలి గ్రామాల్లో బుధవారం చలో కలెక్టరేట్‌కు సంబంధించిన గోడపత్రిక ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ బోర్డును కొనసాగించాలని, బకాయి క్లయిమ్‌ల పరిహారాలు చెల్లించాలని, సంక్షేమ బోర్డు పథకాలను నిలుపుదల చేస్తూ ప్రభుత్వం ఇచ్చిన 1214 మెమోను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం భవన నిర్మాణ కార్మిక సంక్షేమ నిధి సొమ్ము రూ.2500 కోట్లు పక్కదారి పట్టించారన్నారు. హక్కుల సాధన కోసం మార్చి 1న జరిగే చలో కలెక్టరేట్‌లో పెద్దఎత్తున కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు డి.క్రాంతికుమార్, జక్కాని అబ్బు, బైలపూడి నూకరాజు, పోలిపర్తి భద్రరావు, మాగాపు నాగు, రేలంగి వెంకట్రావు, దేవా పాల్గొన్నారు.

## కార్మికుల వేతనాల పెంపుదలకు డిమాండ్

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

వలసపాకలో పంచా యతీ కార్మికుల వేతనాలు గత రెండేళ్లుగా పెంపుదల చేయడం లేదని తక్షణమే జీతాలను పెంపుదల చేయాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు పంచాయతీ ఇన్‌ఛార్జ్ సెక్రటరీ సత్యనారాయణకు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా సిఐటియు రూరల్ కన్వీనర్ టి. రాజా, కో- కన్వీనర్ మేడిశెట్టి వెంకటరమణ మాట్లాడుతూ వలస పాకల పంచాయతీలో పనిచేస్తున్న కార్మికులకు గత రెండు సంవత్సరాల నుంచి వేతనాలు పెంచలేదన్నారు. పంచాయతీకి పరిశ్రమల ద్వారా లక్షలాది రూపాయలు ఆదాయం వస్తున్న కార్మికులకు మాత్రం వేతనాలు పెంచడం లేదన్నారు. పంచాయతీ కార్మికులకు ఇఎస్‌ఐ, పిఎఫ్ బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గంగరాజు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు కుడుపూడి సాయం

ప్రజాశక్తి - తాళ్లరేవు

అగ్ని ప్రమా దంలో సర్వం కోల్పోయిన కుటుంబానికి ముమ్మిడివరం ఎఎంసి చైర్మన్ కుడుపూడి శివన్నారాయణ రూ.10 వేలు ఆర్థియ సాయాన్ని అందిం చారు. ఇటీవల తాళ్లరేవు చెరు వుగట్టు సెంటర్లో మట్ట పర్తి తాతారావుకు చెందిన దుకా ణం అగ్నిప్రమాదంలో దహనం అయ్యింది. ఈ సమాచారం తెలుసుకున్న ఆయన బుధవారం బాధితుడికి ఆర్థిక సాయాన్ని అందించారు. తన స్నేహితుల ద్వారా మరికొంత సహాయాన్ని అందజేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కేశవ స్వామి దేవస్థానం చైర్మన్ కొల్లు శ్రీనివాస్, తాళ్లరేవు సిహెచ్‌సి డైరెక్టర్ బిల్లకుర్తి శ్రీనివాసరెడ్డి, హైస్కూల్ కమిటీ మాజీ చైర్మన్ కుడుపూడి మల్లేష్ పాల్గొన్నారు.

# యానాం వార్తలు

## విద్యార్థులకు ల్యాప్‌టాప్‌ల పంపిణీ

ప్రజాశక్తి - యానాం

స్థానిక ఎస్‌టిపిపి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు ఉచితంగా ల్యాప్‌ట్యాప్‌లను ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ పంపిణి చేశారు. స్థానిక కళాశాల ఆవరణలో బుధవారం ఏర్పాటు చేసిన సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. పుదుచ్చేరి డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ద్వారా ఈ ల్యాప్‌టాప్ లను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం ల్యాప్ టాప్‌లను అందిస్తున్నట్టు తెలిపారు. ఈ ల్యాప్‌టాప్‌లను విద్యార్థులు కేవలం విద్యాపరంగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ విషయంలో తల్లిదండ్రులు జాగ్రతలు వహించాలని కోరారు. త్వరలో జరగబోయే పరీక్షలకు విద్యార్థులు సిద్ధం కావాలని అన్నారు. పరీక్షలకు సమయం తుక్కువగా ఉందని, విద్యార్థులు సమయం వృథా చేయకుండా చదవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ పరిపాలనాధికారి ఆర్.మునుస్వామి, సర్వశిక్షా అభియాన్ అధికారి కమిడి ప్రభాకర్, కళాశాల ప్రిన్సిపల్ కె.ఉమ, పిఇటి పాలికి స్వామి, అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వికలాంగుల దినోత్సవం

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరి సాంఘీక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. బుధవారం స్థానిక చిల్డ్రన్ ఆడిటోరియంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ పాల్గొని 95 మందికి వృద్ధాప్య ఫించన్లు, 90 మందికి వికలాంగ ఫించన్ల మంజూరు పత్రాలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగులు మానసికంగా ధృడంగా ఉండాలని కోరారు. వికలాంగులకు అన్ని విధాలా అండగా ఉంటానని తెలిపారు. అనంతరం ఆటల పోటీలలో విజేతలకు ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్, పరిపాలనాధికారి ఆర్.మునుస్వామి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఇన్‌ఛార్జ్ కమిషనర్ ఖండవల్లి రామకృష్ణ, సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ రెయ్య శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

## పశువులకు వైద్య చికిత్స

ప్రజాశక్తి-చాగల్లు

చాగల్లు మండలం మార్కొండపాడులో బుధవారం నిడదవోలు లయన్స్ క్లబ్ ఆధ్వర్యాన సుంకవల్లి రమేష్ ఆర్థిక సహకారంతో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో 52 గేదెలు, 18 ఆవులకు గర్భకోశ వ్యాధులకు చికిత్స చేశారు. 202 పశువులకు నట్టల నివారణ మందులను అందజేసారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు బండి వెంకటేశ్వరరావు, కార్యదర్శి సత్యనారాయణ పశువైద్యులు డాక్టర్ యు.ముఖేష్, డాక్టర్ రాజేష్ వైద్య సేవలు అందజేశారు.